**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 11 డిశంబరు, 2022.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**విషయం : ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం 2013 – చట్ట సవరణ ద్వారా కాలపరిమితిని పెంచాలని కోరుతూ...**

**అయ్యా!**

దళిత, గిరిజన ప్రజలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించేందుకు 10 సంవత్సరాల కాలపరిమితితో 2013లో తెచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం గడువు 2023 మార్చితో ముగియనుంది. ఈ చట్ట కాలపరిమితిని పెంచడానికి వీలుగా చట్ట సవరణ చేయాలని కోరుతున్నాను.

దళిత, గిరిజనులకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో నిధులు కేటాయించి వారి సంక్షేమానికి ఖర్చు పెట్టాలని కోరుతూ ఉమ్మడి రాష్ట్రంలో పెద్దయెత్తున ఉద్యమం చేయడం వలన అప్పటి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక చట్టం 2013ను తీసుకువచ్చింది. ఈ చట్టం కాల పరిమితి 10 సంవత్సరాలని నిర్ణయించారు. 2015 వరకు ఈ చట్టానికి సంబంధించిన నియమ నిబంధనలు లేకపోవడం వల్ల చట్టం అమలుకు కొంత ఇబ్బంది అయ్యింది. ఆ తరువాత ఈ చట్టానికి లోబడి జనాభా ప్రాతిపదికన నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తూ వచ్చాయి. మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రణాళికా సంఘాన్నే రద్దు చేయడం వల్ల దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులకు, వెనుకబడిన ప్రాంతాలకు అపారమైన నష్టం జరిగింది. ప్రణాళికాబద్ధ అభివృద్ధి ఆగిపోయింది. ప్రణాళికా సంఘాన్ని పునరుద్దరించేందుకు మన రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నాను.

2017లో నీతి అయోగ్ నిబంధనల మేరకు ఎస్సీ కాంపొనెంట్ పేరుతో నిధులు కేటాయించడం ప్రారంభమైంది. కేంద్రం బడ్జెట్‌లో కేంద్ర పథకాలు మరియు స్పాన్సర్ చేసే నిధులు పేరుతో రాష్ట్రాలకు ఇస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ పథకాలకి వాటాగా బడ్జెట్‌కు అందించాల్సి ఉంది. దళిత గిరిజనులకి సంక్షేమ పథకాలు, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పన కోసం ఈ నిధులను కేటాయించాలి. రాష్ట్రాలు తమ వాటాలను సకాలంలో ఇవ్వకపోవడం వలన 2013 నుంచి ఇప్పటి వరకు కొన్ని పథకాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం జరుగుతున్నది.

ప్రస్తుత ఆర్థిక, సామాజిక పరిస్థితుల్లో ఎస్సీ, ఎస్టీలకు రక్షణ అవసరం. అందుకోసం చట్టాలను మరింత పకడ్బందీగా అమలు చేయాలి. అందుకోసం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం 2013 చాప్టర్ 1 క్లాజు 4 ను సవరించి దీని కాలపరిమితిని పెంచి కొనసాగించేందుకు రానున్న అసెంబ్లీ సమావేశాల్లోనే నిర్ణయం చేయాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి